# ప్రభుత్వంపై అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆగ్రహం

**ఆలూరు-నవభూమి :** అవుట్ సోర్సింగ్ ఉద్యోగలకు గత వైసీపీ ప్రభుత్వం అమ్మఒడిని దూరం చేసింది. అలాగే టీడీపీ ప్రభుత్వం సైతం కూడా అదేబాట పట్టడంతో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తీవ్ర నిరాశకు గురయ్యారు.చిరుద్యోగులకు నిరాశ...ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు అంతంత మాత్రమే. నెలకు రూ.10 వేల నుంచి రూ.18 వేలకు మించి ఉండదు. అటువంటి చిరుద్యోగులను కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా చూపుతూ అనర్హులుగా చేశారు. అయితే కాంట్రాక్ట్ ఉద్యోగుల పిల్లలకు మాత్రం తల్లికి వందనం పథకాన్ని అమలుచేయ డంపై ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మండి పడుతున్నారు. రూ.45వేలకు పైగా జీతాలు తీసుకుంటున్న జూనియర్ లెక్చరర్లు, స్టాఫ్‌నర్సులు, కంప్యూటర్ ఆపరేటర్లు, కస్తూర్బా, ఎంఆర్‌సీలు ఇలా అందరికీ పథకాన్ని అమలుచేసి తమను నిర్లక్ష్యం చేయడంపై అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆప్కాస్ పేరిట కోత..గత వైసీపీ ప్రభుత్వం అన్నిశాఖల్లో ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఫర్ ఔట్ సోర్సింగ్ (ఆప్కాస్)ను ఏర్పాటు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను అందులోకి మార్పు చేసింది. సీఎఫ్ఎంఎస్ ద్వారా వేతనాలు చెల్లిస్తుండడంతో గత ప్రభుత్వంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పిల్లలకు మొదటిసారి మాత్రమే పథకాన్ని అమలుచేసి అనంతరం అనర్హులుగా చేయడంతో వారు తీవ్ర




ఆందోళన చెందారు.అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పిల్లలకు వర్తింపజేయాలిగత వైసీపీ ప్రభుత్వం అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ పథకాలను దూరం చేసింది.

## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించండి: సిఐటియు



**అనంతసాగరం-నవభూమి:** రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అనంతసాగరం మండల తహసిల్దార్ జయవర్ధన్‌కు గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక సిఐటియు మండలకార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ గ్రామంలో వీఆర్ఏలు చాలా సంవత్సరాలుగా రేవన్యూ సేవలను అందిస్తున్నప్పటికీ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతులు కల్పించకపోవడం బాధాకరమన్నారు. అనేకమంది గ్రామ రెవెన్యూ సహాయకులు పదోన్నతుల కోసం ఎదురుచూస్తూ వయో పరిమితిని కోల్పోతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వీఆర్ఏలను గ్రామ రెవెన్యూ అధికారులుగా పదోన్నతులు కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వీఆర్ఏల అక్రమ డ్యూటీలను రద్దుచేయాలనీ కోరారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూన్ 26వ తేదీ గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే మహా ధర్నాలు వీఆర్ఏలు అందరూ పాల్గొని ధర్నా జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం మండల నాయకులు రామయ్య,నరసింహ,మొహిద్దీన్,చిన్నయ్య,సుధాకర్ సిఐటి యు నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారవేత్త టీడీపీ నాయకులు దోనేపూడి రాంబాబును పరామర్శ చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని



**దెందులూరు జూన్ 16నవభూమి :**తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ప్రముఖ పారిశ్రామికవేత్త, పోతునూరు గ్రామ ప్రముఖులు దోనేపూడి రాంబాబును దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ పరామర్శించారు ఆయనతో పాటు పలువురు వైద్య, రాజకీయ, వ్యాపార, విద్యాసంస్థల పలు రంగాలకు చెందిన ప్రముఖులు పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ పూర్వపు పోతునూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోనేపూడి శివరామకృష్ణయ్య సతీమణి దోనేపూడి రామశేషులు ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ నేపథ్యంలో వీరి కుమారుడు ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత దోనేపూడి రాంబాబును పలువురు విద్యా ,వైద్య ,రాజకీయ, వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులు రాంబాబును వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. స్వర్గీయ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దోనేపూడి శివరామకృష్ణయ్య స్వర్గీయ శ్రీమతి రామశేషులు చిత్రపటాలకు పలువురు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారు తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. సోమవారం పోతునూరు గ్రామంలో స్వర్గీయ దోనేపూడి రామశేషులు సంతాప సభ (పెద్ద కార్యం)బంధుమిత్రులు గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త దోనేపూడి రాంబాబు ను పలువురు పరామర్శించారు.

## దివ్యాంగుల స్కాలర్షిప్‌కు ఎంపికైన దెందులూరు విద్యార్థి



**దెందులూరు జూన్ 16 నవభూమి** :జాతీయస్థాయి దివ్యాంగుల స్కాలర్షిప్ 2024 -25కు గాను దెందులూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థి పీహెచ్. సుమంత్, వినికిడి లోపం దివ్యాంగుల కోటాలో ఎంపికైనందున. ఆ విద్యార్థి వ్యక్తిగత ఖాతా నందు రూ 9,000/- రూపాయలు జమఅయినవి అని ఆ పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయుడు డీ. సుధీర్ కుమార్ తెలియజేశారు. అదేవిధంగా ఈ విద్యార్థి ఇటీవల నిర్వహించిన పదవ తరగతి క్లాస్ పరీక్ష లో మూడో స్థానం సాధించి ఉత్తీర్ణుడయ్యాడు. ఈ విద్యార్థిని ఎంపిక పట్ల పాఠశాల హెచ్ఎం వడ్లపట్ల . విజయకుమార్ ,వెంకటేశ్వరరావులైబ్రరీ, వెంకటేష్, ప్రభుపాల్ మరియు విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు.

## మామిడికుదురు వ్యవసాయ అధికారిగా సత్యనారాయణ



**మామిడికుదురు. జూన్16. నవభూమి** :మామిడికుదురు మండల వ్యవసాయ అధికారిగా ఎన్ వి వి సత్యనారాయణ సోమవారం బాధ్యతలు చేపట్టారు ఈయన అల్లవరం మండలంలో ఏవో గా పని చేస్తూ మామిడి కుదురు మండలం బదిలీపై వచ్చారు ఈయనకు కార్యాల ఉద్యోగులు స్వాగతం పలికి అభినందించారు అనంతరం బాధ్యతలు చేపట్టిన ఏవోమాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి వారికి సేవలు అందిస్తానని . రైతులందరికీ ఎప్పటికప్పుడు పంటలపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు చేపడతానని అన్నారు. ఇంతవరకు ఇక్కడ బాధ్యతలు చేపట్టిన ఏవో మృదుల కాత్రేన మండలం బదిలీపై వెళ్లారు.

# తల్లికి వందనంతో ప్రతి ఇంటా సంతోషం

◆ మంత్రి నారాలోకేష్‌కు ధన్యవాదాలు..అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ◆ క్యాంప్ కార్యాలయంలో ఇవాళ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ◆ ఒక్క ఏడాదిలో 130మందికి రూ.1.70కోట్ల సీఎంఆర్ఎఫ్.. ఎమ్మెల్యే దగ్గుపాటి






**అనంతపురం జూన్ 16 నవభూమి :**తల్లికి వందనం పథకం అమలుతో ప్రతి ఇంటా సంతోషం కనిపిస్తోందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇవాళ తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 33 మంది లబ్ధిదారులకు 45 లక్షల 50 వేల రూపాయలు చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ కేవలం ఏడాది వ్యవధిలో 130 మందికి కోటి 70 లక్షల రూపాయలు వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సాయం అందించామని తెలిపారు. గత ఐదేళ్లలో ఎప్పుడు ఈ విధంగా సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందించలేదన్నారు. కనీసం 50 లక్షలు అందించిన దాఖలాలు కూడా లేవన్నారు. ప్రస్తుతం తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంట ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ 15వేల రూపాయలు చొప్పున సాయమందుతోందన్నారు. ఏ ఇంట చూసినా ఆనందం కనిపిస్తోందని దగ్గుపాటి అన్నారు. ఇంత డబ్బు వస్తుందని ఊహించలేదని అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని మంత్రి నారా లోకేష్ కి ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు చెబుతున్నారన్నారు. గతంలో అమ్మఒడి పేరుతో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి డబ్బు ఇస్తామని చెప్పి దారుణంగా మోసం చేశారని విమర్శలు చేశారు. మరోవైపు అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్లు వంటి హామీలు నెరవేర్చమన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డులో చెత్త లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. త్వరలో నడిమి వంక ప్రొటెక్షన్ వాల్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభమవుతాయన్నారు. ప్రతి ఇంటికి ఒక ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని అర్బన్ నియోజకవర్గంలో త్వరలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభిస్తామని చెప్పారు. రెండు రోజుల క్రితం ఐదు వేల మంది నిరుద్యోగులతో జాబ్ మేళా నిర్వహించి 1450 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని అర్బన్ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. మరో పదేళ్ల పాటు అధికారంలో టిడిపినే ఉంటుందని ఏపీని ప్రపంచంలోనే నెంబర్-1 గా నిలబెడుతామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఏజెన్సీలోకి మైదాన ప్రాంత ఉద్యోగులను

# బదిలీలు, ప్రమోషన్ల పేరుతో రాకుండా అడ్డుకోవాలి

◆ జూమ్ కౌన్సిలింగ్ కాకుండా ఫిజికల్‌గా హాజరయ్యేలా కౌన్సిలింగ్ ఏర్పాటు చేయండి ◆ ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్



**చింతూరు నవభూమి :**ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు పత్రిక ప్రకటన ద్వారా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బదిలీలు మరియు పదొన్నతులలో ఏజెన్సీ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నామని అన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో పని చేస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు మరియు బదిలీలు అంటూ ఏజెన్సీ ప్రాంతంలో మైదాన ప్రాంత ఉద్యోగులను పంపించే ప్రయత్నం జరుగుతుంది. ఈ విషయాన్ని ప్రతి ఉద్యోగి గమనించి తీవ్రంగా వ్యతిరేకించాలని అన్నారు, మైదాన ప్రాంత ఉద్యోగులు ఏజెన్సీకి వస్తె ఏజెన్సీ ఉద్యోగులు మైదాన ప్రాంతాలకు పోవాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికే ఏజెన్సీ వ్యాప్తంగా చాలా చోట్ల మైదాన ప్రాంత ఉద్యోగులకు జాయినింగ్ ఆర్డర్లు ఇచ్చారు అని తెలిసింది అని అన్నారు. ఏలూరు జిల్లా లో మెడికల్ డిపార్ట్మెంట్ శాఖలో జరుగుతున్న బదిలీలలో ఇలాంటివి జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని, అక్కడ ఏజెన్సీ ఉద్యోగులు పై అధికారులు చెప్పిన పట్టించుకోవడం లేదని అన్నారు. అక్కడే కాకుండా ఏజెన్సీ వ్యాప్తంగా అన్ని రకాల డిపార్ట్మెంట్ లలో కూడా ఇలాంటివి జరిగే అవకాశం ఉందని అన్నారు. కాబట్టి ఏజెన్సీ ప్రాంత ఉద్యోగులు అందరు ఐక్యమై ఇలాంటి వాటిని అడ్డుకోవాలని లేదంటే మన ప్రాంతం నుండి మనల్ని దూరం చేసి మన హక్కులను, రిజర్వేషన్ నీ తీసి వేసే పరిస్తితి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా ఏజెన్సీ ఉద్యోగులు అందరూ మన హక్కుల కోసం , రిజర్వేషన్ కోసం పోరాటం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు .ఇలాంటి పరిస్థితులు ఎక్కడైనా జరుగుతుంటే మన ఉద్యోగులు అందరు కలిసి ఐక్యంగా ఉద్యమించి, తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు. అదేకాకుండా జూమ్ మీట్ ద్వారా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారని ఏజెన్సీ లో సిగ్నల్ ప్రాబ్లెమ్, కరెంట్ ప్రాబ్లెమ్ వాళ్ళ ఇబ్బందులు పాడే పరిస్తితి ఉంది కావున అధికారులు ఆలోచించి ప్రత్యేక కౌన్సిలింగ్ విధానాన్ని ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నామని అన్నారు. ఈ విషయాలపై ఒక సారి ఆలోచన చెయ్యాలని ప్రభుత్వాన్నీ కోరుతున్నామని అన్నారు. మైదాన ప్రాంత ఉద్యోగులు ఏజెన్సీ కివస్తె వారిని వెనక్కి పంపించడానికి త్వరలో తమ అసోసియేష్ ఆధ్వర్యంలో ఉద్యమానికి సిద్ధం అవుతున్నట్లు పేర్కొన్నారు.

### 80 లక్షలతో వడ్డెర్ల సామాజిక వర్గానికి

# కమ్యూనిటీ భవనం మంజూరు

◆ ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తాం ◆ జీన్స్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కంపెనీ ముందుకు వచ్చింది





**అనంతపురం జూన్ 16 నవభూమి :**వడ్డెర సామాజిక వర్గాన్ని ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం లో ఓడి చెరువు మండలంలో వడ్డెర సామాజిక వర్గానికి 80 లక్షలతో కమ్యూనిటీ భవనం నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు హిందూపురం ఎంపీ పార్థసారథి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఓ డి చెరువు మండలంలోని సున్నంపల్లి పంచాయతీలోని సర్వేనెంబర్ 785/1 లో ఉన్న మొత్తం 2.55 ఎకరాల భూమిలో గల ఒక ఎకరా విస్తీర్ణంలో వడ్డెర కమ్యూనిటీ భవనాన్ని నిర్మించడానికి సోమవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎంపీ పార్థసారథి స్థల పరిశీలన చేశారు. ఇవే కాకుండా మండలంలోని ఎం కొత్తపల్లి ,ఓడి చెరువు పొలాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాలను వారు పరిశీలించారు. అనంతరం ఈ సందర్భంగా ఎంపీ పార్థసారథి,మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, వడ్డెర సమాజం వర్గాన్ని ఆర్థికంగా చేతులు ఇచ్చే విధంగా ఒక కమ్యూనిటీ భవనాన్ని నిర్మించి ఆ సామాజిక వర్గాన్ని అన్ని విధాలుగా ఆర్థికంగా బలోపేతం చేస్తామన్నారు. ఆ సామాజికవర్గంలో ఒక కమిటీ వేసి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఆ సామాజిక వర్గంలో చదువుకొనే విద్యార్థులను అత్యంత ప్రతిభా వంతులను గుర్తించి వారిని అదుకొనే విధంగా ఒక కమిటీ వేసి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తాంఓడి చెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తామని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ భూములపై స్థానిక రెవిన్యూ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పాత్రికేయుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ,మండలంలోని ఎంకొత్తపల్లి ఓడి చెరువు ,వెంకటాపురం, సున్నం పల్లి , అల్లాపల్లి గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఉన్నాయని వివరాలు వెల్లడించారు. ఎం కొత్తపల్లిలో సర్వేనెంబర్ 216లో 1.85 సెంట్లు, సర్వేనెంబర్ 219 లో 1.39 సెంట్లు,, ఇనగలూరు పంచాయతీలో సర్వేనెంబర్ 380 లో 4.55 ఎకరాలు,సర్వే నెంబర్ 360 లో 3.06 ఎకరాలు, వెంకటాపురం పంచాయతీ లో సర్వే నెంబర్.11 లో 3.60 ఎకరాలు, ఓడి చెరువు పంచాయతీలో సర్వే నెంబర్ 50 లో 388/1 లో 1.14 ఎకరాల గ్రామ కంఠం భూమి, అల్లాపల్లి పంచాయతీలో సర్వేనెంబర్ 830 లో 2.23 ఎకరాలు భూమి ప్రభుత్వ భూమి ఉందని వెల్లడించారు. ఈ ప్రభుత్వ భూముల్లో ప్రభుత్వ భవనాలు ఆర్ అండ్ బి బంగ్లా లేదా ఫైర్ ఆఫీస్, ఇతర ప్రభుత్వ భవనాలు నిర్మాణం కోసం ఉపయోగిస్తామన్నారు అంతేకాకుండా ప్రజా ఉపయోగకరమైన వాటికి సంబంధించిన వాటికి ఈ భూములు ఉపయోగిస్తామని తెలిపారు. అదేవిధంగా మండలంలోని ఓడి చెరువు పంచాయతీలోని ఆతోటపల్లి వద్ద గత ప్రభుత్వంలో 14 ఎకరాల్లో మంజూరైన జగనన్న కాలనీలో కేవలం 35 మంది మాత్రమే ప్రభుత్వ ఇల్లు నిర్మించుకున్నారని మిగిలినవన్నీ ఖాళీగా ఉన్నాయని వాటిని రద్దుచేసి కొత్తగా మూడు సెంట్లతో అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాలతో పాటు ఇల్లు మంజూరు చేస్తామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా ఓడి చెరువు పంచాయతీలోని వేమారెడ్డి పల్లి వద్ద సర్వే నెంబర్ 360 లో 3.06 ఎకరాల్లో 1ఎకరాలో పరిశ్రమ ఏర్పాటుకు మరో 60 సెంట్లు సోలార్ ఏర్పాటుకు భూమిని కేటాయించినట్లు మండల తహసిల్దార్ ఆనందాచారి మాజీ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు . మండలంలో మిగిలి ఉన్న ప్రభుత్వ భూముల్లో జీన్స్ పరిశ్రమ ఏర్పాటుకు కొన్ని కంపెనీలు ముందుకు వస్తున్నాయని వాటికోసం అవసరమయ్యే భూమిని ఈ ప్రాంతంలో కేటాయిస్తామని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. ఇంకా అర్హులైన పేదలకు పాత్రికేయులకు ఆకుతోటపల్లి వద్ద మిగిలి ఉన్న ఎన్టీఆర్ గృహ నిర్మాణ కాలనీలో ఇంటి స్థలాలతోపాటు ఇండ్లు మంజూరు చేసి ప్రభుత్వం ద్వారా నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు.బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి..ఓడి చెరువు మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గుండె పోటుతో మృతి చెందిన టిడిపి కార్యకర్త రహంతుల్లా (65) కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్థానిక కూటమి పార్టీల నాయకులతో కలిసి పరామర్శించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చి కొంత ఆర్థిక సహాయం అందించారు.. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బీసీ కాలనీలో డయాలసిస్ జబ్బుతో బాధపడుతున్న రామాంజనేయులు కుటుంబాన్ని పరామర్శించి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రామాంజనేయులు సతీమణి జ్యోతికి ధైర్యం చెప్పి అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ మంత్రి హామీ ఇచ్చారు.

## చలో చింతూరు ఆదివాసీ చైతన్య ర్యాలీ 18న జయప్రదం చేయండి

చింతూరు జేఏసీ మండల కార్యదర్శి కాక సీతారామయ్య





**చింతూరు నవభూమి :**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండలం చింతూరు ఐటిడిఏ ముందు 33వ రోజు రిలే నిరాహార దీక్షను చింతూరు మండల జేఏసీ కార్యదర్శి కాక సీతారామయ్య పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. అలాగే ఈ దీక్షను ఉద్దేశించి మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియా ఉద్యోగ నియామకాల చట్టం సాధన కోసం చేస్తున్న ఉద్యమంలో ఇంకా యువత ముందుకు రావాలి అని తెలిపారు.రిలే నిరాహార దీక్షలు నెల రోజులు పూర్తయిన సందర్భంగా బుధవారం జూన్ 18 న నాలుగు మండలాల నిరుద్యోగులు, యువతీ యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ ఆదివాసి చైతన్య ర్యాలీని శాంతియుతంగా చేయాలని ఆయన అన్నారు.ఈ నాలుగు మండలాల్లో ఉన్నటువంటి చదువుకున్న నిరుద్యోగులు ఇంకనైనా మేలుకోవాలని, అలాగే మన చట్టాలపై మన గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.మన పిల్లల భవిష్యత్ కోసం మన జాతి మనగడం కోసం నెల రోజులపాటు చింతూరు ఐటీడీఏ ముందు రిలే నిరాహార దీక్ష నిరంతరం కొనసాగిస్తూ ఉన్నటువంటి ఉద్యమం ఈనాటి యువతరానికి ఆదర్శంగా గ్రామాలలో పల్లెల్లో చట్టాలపై ప్రతి ఒక్క గ్రామంలో అవగాహన కల్పించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆదివాసి జేఏసీ మండల కార్యదర్శి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతనపల్లి నిరుద్యోగులు మడవి చరణ్, మడివి జ్యోతి, కారం చందు, మడివి సాయి సందీప్, మడివి శ్రీజ, మడకం దివ్య, రవ్వ ప్రసాద్, సొంది రాజు, కె. దుర్గారావు, కారం సంకురమ్మ, మడక్కం కిట్టమ్మ, మడకం లాలమ్మ, మడకం రామమ్మ, మడక్కం సంకురమ్మ, మడివి సంకురమ్మ, మడకం రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ యోగాను అలవరచుకోవాలి : జిల్లా జైల్ సూపరింటెండెంట్ రహమాన్

జిల్లా జైల్ ప్రాంగణంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ





**అనంతపురం, జూన్ 16 నవభూమి :**అనంతపురం జిల్లా జైల్ ప్రాంగణం, రెడ్డిపల్లిలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జైల్ సూపరింటెండెంట్ రహమాన్ మాట్లాడుతూ ప్రజలందరి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని యోగా కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టడం జరిగిందని, జిల్లా జైల్ లో ఉన్నవారు అందరూ కూడా తమ ఆరోగ్యం కోసం యోగా చేసుకొని శారీరక, మానసిక ఆరోగ్యం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ మరియు యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి డా.ఈబి.దేవి, జైల్ అధికారులు వసంతకుమార్, నాగరాజ్, హరీష్, చంద్రమోహన్, రవికుమార్, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.లాల్యా నాయక్, డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, వివేకానంద యోగ కేంద్రము యోగా గురువు రాజశేఖర్ రెడ్డి, ఈస్సా ఫౌండేషన్ ఆదిత్య, వారి సిబ్బంది, పాల్గొని యోగాసనాలు వేశారు.- ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతు జైల్ అధికారులు, సిబ్బంది, ఖైదీలు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమన్నారు. సమాజం లో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని , ప్రజలందరూ యోగా చేయడం వల్ల ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందన్నారు. మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు. అందరూ యోగాను సాధన చేయాలని, యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, జిల్లాలో యోగా కార్యక్రమము విజయవంతంగా జరగడానికి మార్గదర్శనం చేస్తున్న జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్ వి.ఐఏఎస్ కి, జైల్ లో జరగడానికి సహకరించిన సూపరింటెండెంట్ కు ధన్యవాదాలు తెలిపారు.

## మామిడి కుదురు తహసిల్దార్‌గా సునీల్ కుమార్ బాధ్యతలు



**మామిడికుదురు. జూన్17. నవభూమి.** మామిడి కుదురు మండల తాసిల్దార్‌గా పి సునీల్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈయన కాత్రేనుకోన తాసిల్దారిగా పనిచేస్తూ బదిలీపై మామిడి కుదురు వచ్చారు ఆయనకు. డిటి శరణ్య విఆర్వోలు మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికారు అనంతరం బాధ్యతలు చేపట్టిన సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరికి అందుబాటులో ఉండి వారికి సేవలు అందిస్తానని అన్నారు .గతంలో ఇక్కడ పనిచేస్తున్న తాసిల్దార్ పదవి విరమణ పొందడంతో డిప్యూటీ తాసిల్దార్ శరణ్య. ఇంతవరకు ఇక్కడవిధులు నిర్వహించారు.

నవభూమి
www.navabhoomi.in


## జిల్లాలో పెరుగుతున్న జ్వరాలు



**రణస్థలం-నవభూమి :** జిల్లాలో ప్రస్తుతం వర్షాలు పడుతున్నాయి. మరోవైపు రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వాతావరణ ప్రతికూల పరిస్థితులు ఉండడం, గ్రామాల్లో పారిశుధ్యం లోపించడం వల్ల జ్వరాలు, ఇతరత్రా వ్యాధులు విజృంభిస్తున్నాయి. ప్రజలు స్వీయ రక్షణ పాటించడంతో పాటు యంత్రాంగం పటిష్ఠ చర్యలు చేపట్టాలి. లేకుంటే ప్రమాదమే. గత ఏడాది జి.సిగడాం మండలం మెట్టవలసలో డయేరియా బారినపడి ఇద్దరు మృతి చెందారు. ఈ ఏడాది సీజన్ ప్రారంభం నుంచే జ్వరాలు ప్రమాదఘంటికలు మోగిస్తున్నాయి. టైఫాయిడ్, మలేరియా వంటివి అధికంగా నమోదవుతున్నాయి. వైరల్ జ్వరాలు సైతం సోకుతున్నాయి. సాధారణంగా జూలై నుంచి అక్టోబరు వరకు వ్యాధుల కాలం. వీటిని ఎదుర్కొనేందుకు యంత్రాంగం ముందస్తుగా చర్యలు చేపట్టాలి. కానీ జిల్లాలో అటువంటిదేమీ కానరాలేదు. దీంతో ప్రజలు జ్వరాల బారినపడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.వైద్యసేవలు అంతంతమాత్రం..జిల్లాలో ఇప్పటివరకూ నమోదైన గణాంకాలు పరిశీలిస్తే డయేరియా 581, టైఫాయిడ్ 250, మలేరియా 13 కేసులు నమోదైనట్టు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో అంతకుమించి కేసులు ఉంటాయని సమాచారం. శ్రీకాకుళం లో ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి, టెక్కలిలో ఏరియా ఆస్పత్రి పెద్దాస్పత్రులుగా ఉన్నాయి. వీటితోపాటు 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 10 సీహెచ్‌సీలు, 300 వరకు ఉపకేంద్రాలు ఉన్నాయి. వీటిలో వైద్యసేవలు సక్రమంగా అందక రోగులు ప్రైవేటు ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. ఏటా వర్షాకాలం నాటికి వైద్యారోగ్యశాఖ ముందస్తు చర్యలు చేపట్టేది.

## నూతన మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా దుర్గారావు





**ఉప్పలగుప్తం (నవభూమి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండల నూతన ఎమ్మార్పీఎస్ ఎన్నిక అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్చార్జ్ సామ్రాట్ కె.వి మధు మాది ముఖ్య అతిథిగా మరియు కోయించార్జ్ డాన్ సూరి మాదిగ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సావరపు బైరం మూర్తి మాదిగ ముఖ్య అతిథులుగా విచ్చేసినారు మంద కృష్ణ మాదిగ యొక్క ఆదేశాలకు అనుగుణంగా మండల నూతన కమిటీల నిర్మాణం మరియు జూలై 7న 31వ ఎంఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం మండలంలోని ప్రతి గ్రామంలో చేయడ కొరకు నూతన గ్రామ కమిటీల నిర్మాణం చేయడం జరిగింది మండల నూతన ఎంఆర్పీఎస్ అధ్యక్షులు సత్తాల దుర్గారావు మాదిగ మండల గౌరవ అధ్యక్షులు పలివెల రాంబాబు మాదిగ. మండల ఎంఎస్ఎఫ్ అధ్యక్షులుగా ఉంద్దుర్తి సంజీవ్ .మండల ఎం ఎస్ పి అధ్యక్షులుగా తత్తరమూడి విజయలను మరియు మండల కమిటీ ఎమ్మార్పీఎస్ మండల ఉప అధ్యక్షులు ఉందర్తి శ్రీను మాదిగ ప్రధాన కార్యదర్శి తత్తరమూడి దుర్గారావు ఎమ్మార్పీఎస్ సంయుక్త కార్యదర్శి సవరపు సుబ్రహ్మణ్యం ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి కొడమంచిలి సర్వేశ్వరరావు మరియు సభ్యులుపూర్తి బాడిని నిర్మించడం జరిగింది ఈ సమావేశంలో వంగలపూడి నరసింహమూర్తి లంక రామకృష్ణ సవరపు కుటుంబరావు తత్తర మోడీసుబ్బారావు పలివెల శ్రీరామ పలివెల పెద్దిరాజు మోకాటి సత్యనారాయణ నవ్వుంద్రుశ్రీను ఆకుమర్తి రమేష్ చుట్టుగుళ్ళ సత్తిబాబు కాత్రేనికోన మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెట్ల దుర్గారావు మాదిగ ఎమ్మెస్పీ అధ్యక్షులు సావరపు రాజు మాదిగ సవరపు నందు సవరపు వీరన్న ఉంద్దుర్తి కృష్ణ వంగలపూడి కుమార్ యార్లగడ్డ సురేష్ పెదపూడి బాబి చాట్ల కొండబాబు మరియు మండలంలోని గ్రామ కమిటీ అధ్యక్షులు యువకులు పాల్గొన్నారు.

## పండుగలా మెగాస్టార్ పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తాం



**దెందులూరు జూన్ 15 నవభూమి :**చిరంజీవి పుట్టిన రోజు అంటే అభిమానులు రక్త దాన శిభిరాలు ఏర్పాటు చేయడం చాలా కామన్ విషయం. ఎప్పటిలాగే ఈ సారి కూడా అభిమానులు పెద్ద ఎత్తున రక్తదాన శిభిరాలు , సేవా, సాంస్కృతి క కార్యక్రమాలుఏర్పాటు చేస్తున్నారు. ఆగస్టు 22న మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు పురస్కరించుకొనీ ఆదివారం ఏలూరు నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షుడు శానం శ్రీరామకృష్ణ ఆధ్వర్యంలో వేడుకల నిర్వహణ కార్యక్రమాలకు సంబంధించి సన్నాహక సన్నాహక సమావేశం జరిగింది, ఈ కార్యక్రమానికి ఆర్టిసి విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జనసేన నాయకులు నారా శేష తదితరులు హాజరయ్యారు ,ఈ సందర్భంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలకు సంబంధించి వాల్పోస్టర్లను వారు ఆవిష్కరించారు, అధ్యక్షుడు శానం రామకృష్ణ మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీ నుండి 22 తేదీ వరకు వినూత్న కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు వారం రోజులు పాటు వేడుకలు పండుగలా నిర్వహిస్తామన్నారు మొక్కలు రక్తదానం వివిధ రంగాల్లో మహిళలకు సత్కారం ముఖ్య పోటీలు నిర్వహిస్తామని తెలిపారు ఆగస్టు 22 పెద్ద ఎత్తున మెగాస్టార్ బర్త్డే వేడుకలు చేస్తామన్నారు, ఈ సందర్భంగా అఖిల భారత చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షుడు రమణం స్వామి నాయుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మారం హనుమంతరావు, సురేష్ మాస్టారు, డి పెద్దబాబు ,కొండ, శ్రీను, డి రాజు ,టి నరేష్ ,పుట్టా శ్రీను, పండు , ఫణి, ఎస్ ఉదయ్ సాయి ,తేజస్విని, జగన్ ,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో జిందాల్ ఇండియా లిమిటెడ్

### కంపెనీ మేనేజర్ డాక్టర్ వి.నవీన్

**దెందులూరు జూన్ 16 నవభూమి :**జిందాల్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆంధ్రప్రదేశ్ లోనే మొదటి స్థానంలో ఉందని కంపెనీ మేనేజర్ డాక్టర్ వి. నవీన్ తెలిపారు. ఏలూరులో ఆర్ఆర్.పేటలో ఎన్ స్క్వేర్ హోటల్లో జిందాల్ ఇండియా డీలర్స్తో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఏలూరు చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో ఉండే డీలర్లను పిలిచి జిందాల్ ప్రొడక్ట్స్ గురించి తెలియజేసినట్లు చెప్పారు. జిందాల్ అనేది నెంబర్ వన్ కంపెనీగా ఉందన్నారు. జర్నల్ కంపెనీని డీలర్స్ప్రోత్సాహంతో ముందుముందుకు కెళ్లాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. తమ వద్ద కలర్ కోటెడ్ షీట్స్, జిఎ ఎంఎస్ పైప్స్ లభిస్తాయని తెలిపారు. ప్రతిచోట కంపెనీని అభివృద్ధి చేసే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజే రూఫింగ్ ప్రొప్రైటర్ నాగార్జున, మేనేజర్ అజయ్కుమార్,ప్రొప్రైరేటర్ కోమల జ్యోతి, నాగార్జున, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.




# సర్వే నెంబర్లు సమగ్ర పరిశీలన

◆ ఏఎస్‌పేట మండలంలో 9660 సర్వే నెంబర్లు



**ఆత్మకూరు నవభూమి జూన్ 16 :**అన్నదాత సుఖీభవ, 2025- 26 కు గాను ఏఎస్ పేట మండలం నుంచి 9660 రికార్డులు మార్గదర్శకాలను అనుసరించి అన్నదాత సుఖీభవ పోర్టల్ నందు ప్రతి సర్వే నెంబరు వెరిఫై చేసి సబ్మిట్ చేయడం జరిగిందనీ వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలిపారు.ఆర్ టి జి ఎస్ వాలిడేషన్ తర్వాత వారి యొక్క ఆధార్ నంబర్లు అనుసరించి అర్హత గల 4586 రైతుల రికార్డ్స్ మాత్రమే ఈకేవైసీకి రావడం జరిగింది అన్నారు.ప్రతి రైతు సేవ కేంద్రం ఇంచార్జ్ దగ్గర అన్నదాత సుఖీభవ పోర్టల్ నందు ఈ కేవైసీ చేసిన రైతులు మాత్రమే అన్నదాత సుఖీభవ బెనిఫిట్ కు అర్హులని తెలియజేయడం జరిగింది. కావున ప్రతి రైతు, తమ సమీపంలోని రైతు సేవా కేంద్రంలోని ఇన్చార్జిలను కలిసి ఈ కేవైసీ నమోదు చేసుకోవలసినదిగా మండల వ్యవసాయ అధికారి ఎం. సురేష్ బాబు తెలియజేసారు .అన్నదాత సుఖీభవ మార్గదర్శకాల ప్రకారం ఒక రైతు కుటుంబానికి ఒకరికి మాత్రమే సంవత్సరానికి 20,000రూపాయలు మూడు దఫాలుగా పీఎం కిసాన్ తో కలిపి వ్యవసాయ, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ పంటల సాగు ఖర్చుల కోసం మాత్రమే జమ చేయడం జరుగుతుంది. ప్రతి రైతు వారి ఆధార్ నెంబరు తో వారి భూమి, బ్యాంక్ ఎన్పీసీఎల్ లింక్ జరిగి ఉండి ఈ కేవైసీ చేసిన రైతు కుటుంబాలకు మాత్రమే అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ బెనిఫిట్ అందజేస్తారన్నారు.అదేవిధంగా రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు,ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయ పన్ను చెల్లించువారు, వ్యవసాయ భూములు లేని వారు, సంస్థాగత భూములు ఉన్నవారు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకానికి అర్హులు కారు.ఇవి కాక అర్హత ఉండి ఇంకా మా పేర్లు అన్నదాత సుఖీభవ పోర్టల్ లో రాలేదు అన్న గ్రీవెన్స్ ఉన్న అర్హత గల రైతులు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ బెనిఫిట్ పొందడానికి త్వరలో అవకాశం ఇస్తా రు,కాబట్టి వారి వారి వివరాలు రైతు సేవా కేంద్ర ఇన్చార్జి దగ్గర ఇచ్చి పెట్టాలని, అదేవిధంగా రిజెక్ట్ అయిన రైతుల వివరాలు ఎందుకు రిజెక్ట్ అయ్యారు కారణాలు తో సహా త్వరలో ఇస్తారని , కావున రైతు సోదరులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు .మీ వివరాలు రైతు సేవ కేంద్రం ఇన్చార్జిల దగ్గర ఇచ్చినట్లయితే అర్హత గల రైతుల వివరాలు, ప్రభుత్వం వారు అవకాశం కల్పించినప్పుడు అన్నదాత సుఖీభవ పోర్టల్ లో పొందుపరుస్తారని మండల వ్యవసాయ అధికారి, ఈ సందర్భంగా తెలియ జేశారు. రేపటి నుండి ఖరీఫ్ సీజన్ కి సిద్దపాటుగా పొలంపిలుస్తోంది కార్యక్రమము మన మండలములో శ్రీకొలను, చిరమన గ్రామములలో జరుగునని ఇందులో ఉద్యానశాఖ , పశు సంవర్ధక శాఖ అధికారులు కూడా పాల్గొని ప్రస్తుతము ఆయా శాఖలలో అమలుజరుగుచున్న పథకములను వివరించెదరని తెలియజేయడమైనది.

# ఘనంగా జనసేన స్థూపఆవిష్కరణ

◆ జనసేన దెందులూరు నియోజకవర్గ నాయకులు కొఠారు ఆదిశేషు లక్ష్మి దంపతులకు కొండలరాయన్నపాలెం గ్రామస్తులు నీరాజనాలు







**దెందులూరు జూన్ 16 నవభూమి** :దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం కొండల రావుపాలెం గ్రామంలో జనసేన పార్టీ జండా స్థూప ఆవిష్కరణ మహోత్సవం పండగ వాతావరణంలో వైభవంగా జరిగింది. విజయరాయి గ్రామం నుంచి భారీ ఊరేగింపుగా దెందులూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొఠారు ఆదిశేషు, కొఠారు లక్ష్మి లు కొండలరావుపాలెం బయలుదేరి వెళ్లారు. మార్గం మధ్యలో జనసేన పార్టీ శ్రేణులు ప్రజలు కొఠారు ఆదిశేషు కు నీరాజనాలు పలికి హారతులు ఇచ్చారు. రాయన్నపాలెం గ్రామంలో పలువురు జనసేన శ్రేణులు కొఠారు ఆదిశేషు ను శాలువాలతో సత్కరించి పూలదండల వేశారు. అనంతరం కొండలరావుపాలెం గ్రామంలో బాణాసంచా కాల్చి భారీ ఊరేగింపు జండా స్థూపం వరకు సాగింది. అనంతరం కొఠారు ఆదిశేషు, కొఠారు లక్ష్మి లు పెదవేగి మండల నాయకులు తేలాకుల భాను తేజ , కొండలరావుపాలెం గ్రామ నాయకులు వరికూటి రవి ఆద్వర్యంలో జనసేన పార్టీ శ్రేణుల మధ్య జనసేన పార్టీ స్థూపాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం కొఠారు ఆదిశేషు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు దెందులూరు నియోజకవర్గం లో గ్రామ గ్రామాన జనసేన స్థూపాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన అందుతుంది అంటే అది పవన్ కళ్యాణ్ గారి వలన అని, మంచితనానికి మారుపేరు పవన్ కళ్యాణ్ అని అన్నారు. దెందులూరు నియోజకవర్గం లో ఎటువంటి సమస్యలు ఉన్న 24 గంటల్లో పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెనిమిజ్జి చిన్నమ్మ , ఉప్పు కల్కి రమేష్ , ఆవాల రాజు, తిరపతి వాసు, వాడపల్లి శివ, పరస వెంకట ధర్మ తేజ, పూజారి మల్లేశ్వరరావు, కొత్త మధుసూదన్ రావు, మొరవలేని ప్రసాద్, పండూరి దుర్గాప్రసాద్, శ్రీనివాస్, మట్టా వెంకటేశ్వరరావు, బొల్లా నాగేంద్ర, మట్టా సుధాకర్, బొమ్మిశెట్టి గణేష్ బబ్లూ మరియు జనసేన పార్టీ వీర మహిళలు, కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

◆ తహసీల్దార్ శ్రీనివాసులను అభినందించిన కలెక్టర్ ◆ రెవెన్యూ అధికారులు చిత్త శుద్ధితో ప్రజలకు సేవలు అందించాలి







**ఎమ్మిగనూరు, జూన్ 16 (నవభూమి):**నందవరం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రంజిత్ భాష సోమవారం ఆకస్మికంగా సందర్శించారు.రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధి తో ప్రజలకు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం నందవరం తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ రూమ్, రికార్డు రూము లను పరిశీలించారు. నందవరం మండలంలో రీ సర్వే కింద ఎన్ని గ్రామాలు పూర్తయ్యాయని కలెక్టర్ తహసిల్దార్ ఆరా తీశారు. 13 గ్రామాలు పూర్తయ్యాయని, మరో నాలుగు గ్రామాల్లో చేయాల్సి ఉందని అధికారులు కలెక్టర్ కు వివరించారు. రీ సర్వే లో పొరపాట్లు జరుగకుండా జాగ్రత్తగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మ్యూటేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న రైతులకు ఫారం 8 ద్వారా ఆ సర్వే నంబర్లు ఉన్న రైతులందరికీ నోటీసులు అందజేసి, విచారణ చేసి, పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..మ్యుటేషన్, రీ సర్వే ప్రక్రియలో నోటీసులు ఇవ్వడంతో పాటు, ఆ నోటీసులను అందించినట్లు రుజువులు ఉంచుకోవడం చాలా ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.శాశ్వత కుల ధృవీకరణ పత్రం మంజూరు చేయడం ద్వారా ప్రతిసారి అర్జీ దారులు కార్యాలయం చుట్టూ తిరిగే అవసరం ఉండదు కాబట్టి శాశ్వత కుల ధృవీకరణ పత్రం జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఆదాయ ధ్రువీకరణ పత్రం అర్జీ దారులకు త్వరగా అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను గడువులోపు పరిష్కరించాలన్నారు. ఈరోజు నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) ఎన్ని అర్జీలు వచ్చాయని కలెక్టర్ తహసీల్దార్ ని అడిగి తెలుసుకున్నారు..అర్జీ దారుల సమస్యలను సకాలంలో పరిష్కరించి అర్థమయ్యే రీతిలో ఎండార్స్‌మెంట్ లు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు..వ్యక్తిగతంగా మాట్లాడి, అర్జీ దారులు సంతృప్తి పొందేలా సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, నందవరం మండల తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 20 మంది కంటి రోగులకు ఆపరేషన్లు



**రాయచోటి-నవభూమి:**అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లెలో గల లయన్స కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 20 మందికి ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు రాజంపేట, రైల్వేకోడూరు, పీలేరు, కలకడ, చక్రాయపేట, ఎనపీకుంట తదితర ప్రాంతాల నుంచి వచ్చిన 40 మంది కంటి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 20 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. అలాగే గతంలో ఆపరేషన చేయించుకున్న 32 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, అద్దాలు పంపిణీ చేశారు. కంటి వైద్య శిబిరానికి హాజరైన కంటి రోగుల సౌకర్యార్థం దాతలు భోజన వసతి కల్పించారు. కంటి ఆసుపత్రి చైర్మన వైవీఆర్ స్వరూపగుప్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన చెన్నూరు అన్వర్‌బాషా, మాజీ సర్పంచ శ్రీనివాసులరెడ్డి, కంటి వైద్యులు సురేశబాబు, భార్గవి, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్‌రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కోసిగి వ్యవసాయ అధికారిగా వరప్రసాద్



**కోసిగి.జూన్16 (నవభూమి)** కోసిగి మండలం నూతన వ్యవసాయ అధికారిగా వరప్రసాద్ సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. పెద్దకడబుర్ మండలంలో పనిచేస్తూ కోసిగికి బదిలీపై రావడం జరిగింది.కోసిగిలో వ్యవసాయ అధికారిగా ఏడు సంవత్సరాలు పనిచేసిన రాజు కడప జిల్లా పులివెందుల కు బదిలీ అయినట్లు తెలిసింది. నూతన వ్యవసాయ అధికారిగా బాధ్యలు తీసుకున్న వరప్రసాద్ మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలపడం జరిగింది.

## చంద్రబాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

### మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య



**అనంతపురం జూన్ 16 నవభూమి :**కూటమి ప్రభుత్వ ఏడాది వైఫల్యాలు, మోసాలపై 'వెన్నుపోటు' పుస్తకాన్ని వైసీపీ నేతలు బి తిప్పేస్వామి, మాదినేని ఉమామహేశ్వర నాయుడు లతో కలిసి తలారి రంగయ్య ఆవిష్కరించారు.ఆర్డిటి పరిరక్షణకై.. ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేస్తూ తలారి రంగయ్య చేపట్టిన పాదయాత్ర కళ్యాణదుర్గం మండలంలో కొనసాగిస్తూ కాపర్లపల్లి గ్రామంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తలారి రంగయ్యమాట్లాడుతూ..ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు వైఫల్యం చెందారని, వైఎస్ జగన్ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందించారని అన్నారు. నాడు ఏడాదిలో జగన్ అన్ని పథకాలను అమలు చేశారని, జగన్ ఇచ్చిన మాట మీద నిలబడితే.. బాబు మోసం చేశాడని అన్నారు.ఎల్లో మీడియాలో ప్రతీ రోజూ అబద్ధపు కథనాలు రాస్తున్నారని, హామీల గురించి ఎవరైనా మాట్లాడితే కేసులు పెడతామని లోకేష్ బెదిరిస్తున్నాడని, నియంత ప్రభుత్వాలు ఎక్కువ కాలం పరిపాలించవని రాబోయే ఎన్నికల్లో వైసీపీ విజయం తథ్యం అని తలారి రంగయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## కడదొడ్డిలో కర్ణాటక మద్యం స్వాధీనం..ఒకరు అరెస్ట్



**కోసిగి.జూన్16 (నవభూమి) :**కోసిగి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కడదొడ్డి గ్రామంలో కర్ణాటక టెట్రా ప్యాకెట్లు అమ్ముతున్న ట్లు సమాచారం రావడంతో సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించి 384 కర్ణాటక టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని అమ్ముతున్న బసవరాజు అనే వ్యక్తి ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు కోసిగి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి తెలిపారు.ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు అక్రమ మద్యం పై ఉక్కుపాదం మోపినట్లు తెలిపారు.పట్టుబడిన మద్యం విలువ 15 వేల 360 రూపాయలు ఉన్నట్లు తెలిపారు.ఇంకా ఎవరైనా కోసిగి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అక్రమ మద్యం అమ్ముతున్నట్లైతే 9440902580 సెల్ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇస్తే ,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అక్రమ మద్యం అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని భార్గవరెడ్డి తెలిపారు.ఈ దాడుల్లో కోసిగి ఎక్సైజ్ ఎస్సైలు కార్తీక్ సాగర్, నాగేంద్ర, సిబ్బంది కిషోర్ కుమార్, మ్యానిరంగడు ,రవి,రవికుమార్ తిక్కయ్య లు పాల్గొన్నారు.

## తక్షణమే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి

### ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సి ఐ టి యు) డిమాండ్



**కోసిగి.జూన్16 (నవభూమి)** :అంగన్వాడి వర్కర్స్ కు తక్షణమే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం కోసిగి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు కోసిగి మండల కార్యదర్శి రాముడు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్ ను ఆన్లైన్లో ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండటంతో అంగన్వాడీ ఉద్యోగులకు ఎటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడంలేదని ఆయన అన్నారు. ఈ విషయంపై గత ప్రభుత్వ ఆయాంలో అనేక సార్లు విన్నవించుకున్న పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు 52 రోజులు సమ్మె సందర్భంగా మీకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు అయ్యేటట్లు చేస్తామని చెప్పడం జరిగిందని కానీ జీవో రూపంలో ఇవ్వకపోవడంతో తర్వాత వచ్చిన కూటమి ప్రభుత్వము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అంగన్వాడి ఉద్యోగులకు వర్తించడం లేదన్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అంగన్వాడీ ఉద్యోగులకు సంక్షేమ పథకాలు అందే విధంగా అదేవిధంగా తక్షణమే తల్లికి వందనం అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు .అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని కోసిగి తాహసిల్దార్ రుద్ర గౌడ కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కోసిగిమండల కార్యదర్శి వీరేష్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల నాయకులు ఏప్సి బారాని లుసమ్మ వరలక్ష్మి సుజాత పద్మ వనజ దేవి శైలజ తిక్కమ్మ భాగ్యమ్మ జ్యోతి రాణి లలితమ్మ సుజాతమ్మ మండలంలోని అంగన్వాడీ ఉద్యోగులు తదితరులు పాల్గొనడం జరిగింది.

**నవభూమి**
www.navabhoomi.in
7 విజయవాడ
మంగళవారం
17,జూన్,2025


# సముద్రంలో చేపల వేట పునఃప్రారంభం

**శ్రీకాకుళం-నవభూమి:** రెండు నెలల విరామం తర్వాత సంద్రంలో మోటారు, మెకనైజ్డ్ బోట్లతో చేపల వేట పునఃప్రారంభమైంది. చేపలు గుడ్లు పెట్టే దశలో మోటారు, మెకనైజ్డ్ బోట్లతో వేటాడితే మత్స్యసంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14న అర్ధరాత్రి వరకు సముద్రంలో వేట నిషేధం అమలు చేస్తోంది. ఈ క్రమంలో శనివారం రాత్రితో వేట నిషేధం గడువు ముగిసింది. ఆదివారం వేకువజామునే గంగపుత్రులు బోట్లతో చేపలవేటకు బయలుదేరారు. సముద్ర తీరంలో ఎక్కడ చూసినా మత్స్యకారుల సందడి కనిపించింది. జిల్లాలో 193 కిలోమీటర్ల పొడవునా సముద్ర తీరముంది. 11 మండలాల్లో 104 మత్స్యకార గ్రామాలు ఉన్నాయి. సుమారు వెయ్యి మోటారైజ్డ్ బోట్లతో మత్స్యకారులు వేట సాగిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ఎచ్చెర్ల మండలం డి.మత్స్యలేశం, గార మండలం బందరువానిపేట తదితర సముద్ర తీరంలో మత్స్యకారులు ఆదివారం వేకువజామున 3 గంటల సమయంలో వేట ప్రారంభించారు. అలల తాకిడి ఎక్కువగా ఉండడంతో కొద్దిమంది మాత్రమే చేపల వేటకు వెళ్లారు. చాలామంది సంప్రదాయ తెప్పలతోనే వేట సాగించారు. కొద్దిమంది మాత్రమే మోటారు బోట్లను వినియోగించారు. వేట ముగించుకుని.. ఉదయం 11 గంటల తర్వాత బోట్ల ఒడ్డుకు చేరుకున్నారు.



కాగా.. వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో అరకొరగానే చేపల వేట సాగినట్టు మత్స్యకారులు తెలిపారు.

## అంతర్వేదిలో బోటునుండి జారిపడి ఇద్దరు జాలర్లు గల్లంతు



**అమలాపురం జూన్.16.( నవభూమి ప్రతినిధి ) :**అంబేద్కర్ కోనసీమ జిల్లా అంతర్వేదిలో విషాదం నెలకుంది.సముద్రంలో బోటు నుంచి జారిపడి ఇద్దరు మత్స్యకారులు గల్లంతయ్యారు. ఒకరు మృతి చెందగా మరొకరు గల్లంతయ్యారు.నాగినిరాము మృత దేహం లభ్యం కాగా గల్లంతైన పోతురాజు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. . వీరు కృష్ణాజిల్లా నాగాయలంక నుండి వేటకు వెళుతుండగా అంతర్వే దిలో ఈ సంఘటన జరిగింది బంధువులు రోదన ఆప్రాంతమంతా వ్యాపించింది.

## తల్లికి వందనంపై హర్షం వ్యక్తం చేసిన మాధవరావు దేశాయ్

### చంద్రబాబు, విద్యాశాఖమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



**ఎమ్మిగనూరు జూన్ 16 (నవభూమి) :**తల్లికి వందనం తల్లుల ఖాతాల్లో జమ కావడంతో హర్షం వ్యక్తం చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం టిడిపి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తెదేపా కార్యకర్తలు, తల్లికి వందనం ఖాతాలో జమ అయిన తల్లులు భారీ ఎత్తున అర్షం వ్యక్తం చేశారు. తెదేపా నాయకులు మాధవరావు దేశాయ్ మాట్లాడుతూ,రాష్ట్రవ్యాప్తంగా తల్లికి వందనం నిధులు జమ ప్రక్రియ ప్రారంభమైంది తల్లుల పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి వ్యక్తిగత ఖాతాలో నిధులు తలలో ఖాతాల్లోకి తల్లికి వందనం జమ అయిందన్నారు. గత ప్రభుత్వంలో ఒకరికే సాయం వచ్చిందని ఇప్పుడు ముగ్గురికి, నలుగురికి ఐదుగురికి ఎంతమంది ఉంటే అంతమందికి రావడంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లికి వందనం ఖాతాలోజమైన తల్లులు, టీడీపీ నాయకులు వడ్డిగిరి నరసింహులు, తెలుగు ఈరన్న, చాకలి మల్లికార్జున, చాకలి పంపయ్య, నజీర్, రియాజ్, చాంద్ బాషా, భీమన్న, ఆంజనేయులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల మోముల్లో సంతోషం



**బాపట్ల-నవభూమి :**కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం అమలు చేసి తల్లుల మోముల్లో సంతోషం నింపిందని బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు చెప్పారు. సోమవారం బాపట్లలోని ఆయన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం పథకం అమలు చేసి ఏక మొత్తంలో ఒకేసారి డబ్బులు విడుదల చేయటం చరిత్రలోనే తొలిసారి అన్నారు. గత వైసిపి ప్రభుత్వం కుటుంబంలో ఒక విద్యార్థికి మాత్రమే అమ్మ ఒడి పథకం ద్వారా డబ్బులు అందిస్తే కూటమి ప్రభుత్వం ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ డబ్బులు అందించిందని తద్వారా విద్యార్థుల నాణ్యమైన విద్యకు బాటలు వేసిందన్నారు. ఒకేసారి పదివేల కోట్లకు పైగా తల్లికి వందనం నిధులు విడుదల చేసి అప్పుల ఊబిలో ఉన్న కూడా పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసిందన్నారు. ఇదే కాకుండా రాష్ట్రంలో వివిధ పథకాలను అమలు చేస్తూ మెరుగైన పాలన అందిస్తుందన్నారు. అలాగే రాష్ట్రంలో రహదారుల నిర్మాణం చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందన్నారు.

## ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆదేశాలతో ఏలూరు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు


**దెందులూరు జూన్ 16 నవభూమి :**ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.దెందులూరు ఎస్ఐ శివాజీ డి.టి.ఆర్.బి. మధు, రోడ్ సేఫ్టీ సిబ్బందితో కలిసి ఆశ్రమ హాస్పిటల్ వద్ద జాతీయ రహదారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. నేషనల్ హైవేలో తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టాలనే లక్ష్యంతో, ఏలూరు ఏలూరు ఆశ్రమ హాస్పిటల్ వద్ద జాతీయ రహదారి పై ఓవర్ స్పీడ్‌గా వెళ్లే వాహనాలపై దృష్టి సారించారు. స్పీడ్ హంటర్ పరికరం ద్వారా మితిమీరిన వేగంతో వెళ్తున్న 10 వాహనాలను గుర్తించి వాటిపై 20,000/- జరిమానాలు విధించారు.ఈ తనిఖీలలో పలు వాహనాల డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.పోలీస్ అధికారులు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని కోరారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా వాహనం నడిపే సమయంలో హెల్మెట్లు ధరించాలని ఏదైనా ప్రమాద సమయంలో ద్విచక్ర వాహనదారులకు యొక్క ప్రాణానికి ఎటువంటి ప్రమాదాలు లేకుండా హెల్మెట్లు రక్షణ కల్పిస్తాయని, కారులో ప్రయాణం చేసేటటువంటి వారు తప్పనిసరిగా సీటు బెల్టు ను ధరించాలని వాహనదారులకు అవగాహనను కల్పించిన పోలీసు అధికారులు ఏలూరు జిల్లా అధికారుల యొక్క ఆదేశాలపై భవిష్యత్తులో కూడా ఇటు వంటి తనిఖీలు కొనసాగుతాయని, రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని వారు స్పష్టం చేశారు.ఈ చర్యలు జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించడానికి సహాయపడతాయని తెలియ చేసినారు.



### ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి

# వాటికి పరిష్కారం చూపాలి

**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**





**బాపట్ల -నవభూమి :**పిజిఆర్ఎస్‌లో నమోదైన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, వాటికి పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు మా సమస్యలను పరిష్కరించాలంటూ కలెక్టర్ కలిసి వినతి పత్రాల ద్వారా కోరారు. తన పరిధిలో ఉన్న వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపగా కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.చెరువులు, కుంటలు, సాగునీటి కాల్వల ఆక్రమణలను మూడు నెలలలో తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ ద్వారా అన్ని మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలతో వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లాలో 24,327 నీటి సంఘాల కమిటీలు ఉన్నాయన్నారు. 48,020 ఎకరాలు నీటి సంఘాల పరిధిలో ఉన్నాయన్నారు. 305 చెరువులు, కుంటలు ఆక్రమణకు గురయ్యాయన్నారు. 2,449 మంది అక్రమణదారులు 299 ఎకరాలను ఆక్రమించారని చెప్పారు. ఆక్రమణలు తొలగించే ప్రక్రియకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలలో తమ పేర్లు నమోదు చేసుకున్న వారంతా ఈనెల 21 తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనాలని కలెక్టర్ చెప్పారు. అంతర్జాతీయ కార్యక్రమానికి అనుబంధంగా సూర్యలంకలో పదివేల మందితో యోగాసనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 6.74 లక్షల మంది యోగాంధ్రలో పాల్గొనడానికి తమ పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. పీఈటి ఉపాధ్యాయులు వెయ్యి మంది, ఎన్ సి సి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఒక వెయ్యి మంది, కేర్ నేచురోపతి మెడికల్ కళాశాల విద్యార్థులు 500 మంది, యోగాంధ్రలో నమోదు చేసుకున్న వారంతా హాజరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 19న చీరాల నగరవణంలో యోగాంధ్ర అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి గ్లోరియా, డి ఆర్ డిఏపిడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్

# విద్యామిత్ర కిట్లను విద్యార్థులకు పంపిణీ

**◆ డాక్టర్ గ్లోరీ యునైట్ సౌపాటి**





**బాపట్ల - నవభూమి :** డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యామిత్ర కిట్లను విద్యార్థులకు అందజేస్తున్న మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి ఈరోజు పిట్టలవానిపాలెం మండలం, సంగుపాలెం ఎంపీపీ స్కూల్ నందు డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యామిత్ర కిట్లను స్కూల్ ప్రధానోపాధ్యాయులు తో కలసి విద్యార్థులకు అందచేసిన డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం రావటం చాలా సంతోషం అదేవిదంగా డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యామిత్ర కిట్ల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన ముద్రలతో పాఠ్యపుస్తకాలు, అందమైన యూనిఫామ్ తో పిల్లలు ప్రశాంత వాతావరణంలో విద్యనభ్యసించాలని, పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంది అని, పిల్లలను పాఠశాలలో చేర్పించుటకు ప్రధాన ఉపాధ్యాయురాలు చేస్తున్న కృషి అభినందనీయమని, తల్లిదండ్రులు కూడా మన ఊరు - మనబడి అన్న ఉద్దేశంతో పిల్లలను పాఠశాలలో చేర్పించి పాఠశాల అభివృద్ధికి అందరం కలిసి కృషి చేద్దామని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో కూడా నాణ్యమైన రుచికరమైన ఆహారం అందించడం ఇది మన కూటమి ప్రభుత్వానికి చెల్లుతుంది. విద్య వ్యవస్థ పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానవ వనరుల శాఖ మాత్యులు నారా లోకేష్ , గౌరవ స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కృతజ్ఞతలు, అభినందనలు తెలుపుతున్నాము. ఈ సంవత్సరం ఒకటో తరగతి చేరే పిల్లలు కూడా తల్లికి వందనం పథకం అమలు అవుతుందని ఈ అమౌంట్ వచ్చే నెలలో తల్లుల ఖాతాల్లో జమవుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీ కుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ కమిటీ కార్యదర్శి చందోలు రవికుమార్ పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక

# అర్జీల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేయాలి

**◆ బదిలీ అయిన అధికారులు వెంటనే వారివారి స్థానాలకు వెళ్లి విధుల్లో చేరాలి ◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం, జూన్ 16 : నవభూమి బ్యూరో :**యాడికి మండల కేంద్రంలోని తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున, రామ్మోహన్, గుంతకల్లు ఆర్డీవో ఏబివిఎన్ శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 461 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బదిలీ అయిన జిల్లా అధికారులు, ఇతర అధికారులు వెంటనే వారి స్థానాలకు వెళ్లి జాయిన్ కావాలన్నారు. సచివాలయ సిబ్బంది బదిలీల గైడెన్స్ కూడా రావడం జరిగిందన్నారు. ఒక జిల్లా అధికారి సొంత జిల్లాలో ఉండకూడదని, వీఆర్వో, జూనియర్ అసిస్టెంట్, గ్రామస్థాయి అధికారి తన సొంత గ్రామంలో ఉండరాదని, సచివాలయ సిబ్బందికి తన సొంత మండలంలో ఉండరాదని ఆదేశాలు వచ్చాయన్నారు. సీనియర్ అసిస్టెంట్లు తమ సొంత మండలాల్లో ఉండరాదని, ఫస్ట్ లెవెల్ గెజిటెడ్ ఆఫీసర్, డిప్యూటీ తహసీల్దార్, గ్రీనింక్ వాడే అధికారులు, గెజిటెడ్ అధికారుల సంతకాలు, సర్టిఫికెట్లు ఇచ్చేవారు తమ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉండరాదని, సెకండ్ లెవెల్ గెజిటెడ్ అధికారులు వారి సొంత రెవెన్యూ డివిజన్లలో ఉండరాదన్నారు. జిల్లా అధికారి వారి సొంత జిల్లాలో ఉండకుండా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, దాని ప్రకారం చేయడం జరిగిందని, ఇందులో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని సరిచేసి పరిష్కరిస్తామన్నారు. బదిలీ అయిన వారు వెంటనే వారి స్థానాలకు వెళ్లి జాయిన్ కావాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎంతో చిత్తశుద్ధి చూపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందన్నారు. ఖచ్చితంగా జిల్లాలో జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఇతర అధికారులు ఎలా పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కారం చేస్తున్నారు అనేది చూస్తున్నారని, ఇప్పటివరకు అధికారులకు అన్ని విధాల శిక్షణ, నిబంధనలు ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు నమూనా ధ్రువీకరణలు (శాంపుల్ వెరిఫికేషన్స్) ఉంటాయన్నారు. యాదృచ్ఛికంగా ఒక మండలాన్ని తీసుకుంటామని, అక్కడ తనిఖీలు చేస్తామన్నారు. గత రెండు మూడు వారాల్లో రెవెన్యూ శాఖలో ధ్రువీకరణలు చేశామని, ఇప్పుడు జిల్లా అధికారుల పరిధిలో పరిశీలనలు ఉంటాయన్నారు. వివిధ శాఖల పరిధిలో తాము తనిఖీలు చేయాలనుకుంటున్నామని, పెన్షన్లకు సంబంధించి సచివాలయ సిబ్బంది ఆలోచించి, విశ్లేషించి సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. జిల్లా అధికారులు ఈ విషయమై అవగాహనతో ఉండాలని, యాదృచ్ఛికంగా ఒక రోజు ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ అర్జీదారులకు ఫోన్ చేసి మాట్లాడడం జరుగుతుందని, పిజిఆర్ఎస్ పోర్టల్ లో మీరు ఇచ్చిన ఎండార్స్మెంట్ ని స్టడీ చేసి మీకు ఫోన్ చేసే ముందు అర్జీదారుడితో మాట్లాడతామని, అధికారులు అర్జీలను శ్రద్ధతో, నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను ఎలా పరిష్కరించాలనే విషయమై క్షేత్రస్థాయి అధికారులకు సరైన అవగాహన ఉండాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ రామసుబ్బయ్య, డిపిఓ నాగరాజు నాయుడు, డ్వామా పిడి సలిం భాష, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, హౌసింగ్ పిడి శైలజ, డిఎల్డిఓ విజయలక్ష్మి, సర్వే ఏడి రూప్ల నాయక్, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డివిఈవో వెంకటరమణనాయక్, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిఆర్డీఏ పిడి శైలజ, డిసిఓ అరుణకుమారి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా రిజిస్టర్ భార్గవ్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి

**జిల్లా ఎస్పీ తుషార్ డూడి**



**బాపట్ల -నవభూమి :** అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన 52 మంది అర్జీదారులు కుటుంబ తగాదాలు, భూ వివాదాలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు ఇతర పలు సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. చట్టపరంగా విచారించి పరిష్కారం చూపుతామని అర్జీదారులకు ఎస్పీ భరోసా కల్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను త్వరితగతిన చట్టపరిధిలో విచారించి సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని, అర్జీలు పునరావృతం కాకుండా శాశ్విత పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ





**పెద్దపంజాణి నవభూమి న్యూస్ జూన్ 16 :**పెద్దపంజాణి మండల కేంద్ర పరిధిలోని ఆదివారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పినపల్లి నందు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్, డిక్షనరీలు, బ్యాగు, వంటి వస్తువులను కలిగిన కిట్టులను విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సుభాషిణి గారు మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక చర్యలను చేపట్టడం జరుగుతున్నదని, అందులో భాగంగా ఈరోజు విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని, విద్యార్థులు ఈ కిట్లను సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు మధ్యాహ్న భోజనం, తల్లికి వందనం, ఉచిత విద్య గురించి వివరించారు. గ్రామ పెద్దలు రామకృష్ణ, ధనంజయ, జీవశాస్త్రం ఉపాధ్యాయుడు వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలను ఉచితంగా కల్పిస్తున్నదని విద్యార్థులు ప్రతిరోజు బడికి సక్రంగా రావాలని, అత్యున్నత అర్హతలు కలిగిన ఉపాధ్యాయులచే బోధన జరుగుతున్నదని వివరించారు. ఈ సందర్భంగా అప్పినపల్లి గ్రామానికి చెందిన లోక్నాథ్ గారు విద్యార్థులకు దాదాపు 2000 రూపాయలు విలువచేసే పెన్నులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ సుబ్రహ్మణ్యం, వైస్ చైర్ పర్సన్ జ్యోతి గ్రామ పెద్దలు అశోక్ కుమార్, రాధాకృష్ణ, మరియు ఉపాధ్యాయులు శంకరప్ప, ప్రసన్న, ప్రసాద్, సోమశేఖర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను సన్మానించిన చేనేతలు

### కుప్పడం పట్టు చీరలకు జాతీయస్థాయి గుర్తింపు

**బాపట్ల - నవభూమి :** కుప్పడం పట్టు చీరలకు జాతీయస్థాయి గుర్తింపు లభించడంతో చేనేతలకు మంచి రోజులు వచ్చాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కుప్పడం పట్టు చీరలకు జాతీయస్థాయి గుర్తింపు లభించడంపై చేనేత సహకార సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కేంద్ర ప్రభుత్వానికి స్పష్టంగా నివేదించడంతో జాతీయ స్థాయి గుర్తింపు లభించిందని కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కార్మికుల కలలు నెరవేరాయన్నారు. అవార్డు వచ్చేలా కృషి చేశారని కలెక్టర్ వెంకట మురళి కి చేనేతలు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. చీరాల కుప్పడం పట్టు చీరలకు గుర్తింపు లభించడం ద్వారా చీరలకు మంచి డిమాండ్ పెరుగుతుందని కలెక్టర్ చెప్పారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న చేనేత కార్మికుల కలలు నెరవేరుతాయన్నారు. చేనేత వృత్తికి మంచి డిమాండ్ ఉంటుందన్నారు. తద్వారా చేనేతల సమస్యలన్నీ తీరిపోతాయన్నారు. చేనేత కార్మికులందరికీ మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు. మీ అందరి కృషితోనే కుప్పడం పట్టు చీరలకు ప్రాచుర్యం వచ్చిందన్నారు. గుర్తింపుతో చేనేతలకు ఎంతో మేలు జరుగుతుందని, ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా చేనేత చేనేత జౌళి సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కె నాగమల్లేశ్వరరావు, చేనేత సహకార సంఘాల నాయకులు దివి రాంబాబు, జీవి నాగేశ్వరరావు, కె.వి నాంచారయ్య, శ్రీనివాసరావు, పి వెంకట సుబ్బారావు, పి వెంకట సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



# ఇక సచివాలయాల్లో... బదిలీలు



**నరసన్నపేట-నవభూమి :** గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగుల బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 30వ తేదీలోగా బదిలీల ప్రక్రియ పూర్తిచేయాలని కలెక్టర్లకు స్పష్టం చేసింది. సచివాలయాల్లో ఈ ఏడాది మే 31నాటికి ఒకేచోట ఐదేళ్ల సర్వీసు పూర్తిచేసిన వారికి బదిలీ చేయనుంది. ఉద్యోగుల హేతుబద్ధీకరణతోపాటు బదిలీల ప్రక్రియకు మార్గదర్శకాలను జారీ చేసింది. సొంత మండలాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను ఇతర మండలాలకు బదిలీ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. హేతుబద్ధీకరణకు సంబంధించి క్లస్టర్లను పరిగణలోకి తీసుకోనుంది. ఈ నేపథ్యంలో ఉద్యోగుల్లో బదిలీల సందడి నెలకొంది.జిల్లాలో 752 గ్రామ, వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిలో 6,868 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో గతేడాది సెప్టెంబరులో సాధారణ బదిలీల్లో భాగంగా కొంతమంది స్థానచలనం అయ్యారు. కొందరు ఉద్యోగోన్నతిపై వెళ్లారు. ఈ సారి ఒకేచోట ఐదేళ్లు పూర్తయిన వారు తప్పనిసరిగా బదిలీ కావాల్సిందే. రిక్వెస్ట్ బదిలీలకు కూడా అవకాశం ఇవ్వనున్నారు. దృష్టిలోపం, వినికిడి లోపం, ఆర్థోపెడిక్ సమస్యలు ఉన్న ఉద్యోగులకు ప్రాధాన్యమివ్వనున్నారు. రెండు సచివాలయాలను ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేశారు. జనాభా నిష్పత్తి మేరకు ఆరుగురు, ఏడుగురు, ఎనిమిది మంది సిబ్బంది ఉండేలా సచివాలయాను మూడు కేటగిరీలుగా విభజించారు. క్లస్టర్ పరిధిలో సిబ్బందిని హేతుబద్ధీకరణ ప్రామాణికంగా నియమించనున్నారు. మిగిలిన వారిని ఇతర శాఖలకు పంపించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రక్షాళన చేపట్టనున్నారు.

## మోదుకూరులో మురుగు కంపు





**బాపట్ల -నవభూమి :** చుండూరు మండలం మోదుకూరు గ్రామం ఎస్.సి కాలనీలో దళిత సంక్షేమం,మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఉద్దేశించిన ప్రజా నిధుల దుర్వినియోగం ఆరోపణలు కలవరపెడుతున్నాయని స్థానికులు ఆరోపణ చేస్తున్నారు.గత ప్రభుత్వంలో ఎస్.సి. కాలనీలల్లో డ్రైనేజీ పనులు,సిసి రోడ్ల కొరకు కేటాయించిన నిధుల దుర్వినియోగంపై తక్షణ దర్యాప్తు చేపట్టాలని అంబేద్కర్ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు.కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు గుంతలగా ఉన్న రోడ్లలో వర్షపు నీరు చేరి మురికి కంపు కొడుతూ దోమలకు అవాసాలుగా మారాయని తద్వారా పసిపిల్లలు రోగాల భారిన పడి ఆసుపత్రి పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై పంచాయతీ,మండల స్థాయి అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఎటువంటి చర్య తీసుకోకపోవడం జవాబుదారీతనం లేకపోవడం, నిధుల దుర్వినియోగంలో సంభావ్య భాగస్వాములను సూచిస్తుందని గ్రామస్థులు తెలిపారు.నిధుల దుర్వినియోగం వెనుక ఉన్న నిజాన్ని వెలికితీసేందుకు జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి అధికారుల సమగ్ర దర్యాప్తు అవసరమని గ్రామస్థులు ధ్వజమెత్తారు.

## అమలాపురం మున్సిపల్ కమీషనర్‌గా నిర్మల్ కుమార్



**అమలాపురం . జూన్16 (. నవభూమి ప్రతినిధి) :**అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మున్సిపల్ కమీషనర్‌గా వి. నిర్మల్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. సోమవారం మధ్యాహ్నం 1.30 గంటలకు మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో కమీషనర్ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గా విధులు నిర్వహించిన నిర్మల్ కుమార్ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రతినిధులను అధికారులను సమన్వయం చేసుకు ంటూ అమలా పురం పురపాలక సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. జిల్లాలో అమలాపురం పట్టణం జిల్లా కేంద్రంగా మారిన నేపథ్యంలో మరింత వేగంగా అభివృద్ధి చెందుతోందని, పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు సమిష్టిగా కృషి చేసి అభివృద్ధికి మార్గం సుగమం చేద్దామని అన్నారు. ముఖ్యంగా రక్షిత మంచి నీటి సరఫరా, రహదారుల నిర్మాణం, పారిశుధ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు.

## అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం





**అనంతపురం జూన్ 16 నవభూమి :**పాతూరులోని 12 డివిజన్లో బరమప్ప వీధిలో ఉన్న అంగన్వాడి కేంద్రం నందు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందుకు ముఖ్య అతిథులుగా సిడిపిఓ అనురాధ 12వ డివిజన్ కార్పొరేటర్ బాబా ఫక్రుద్దీన్ సూపర్వైజర్ విజయలక్ష్మి సరస్వతి దేవికి పూజ నిర్వహించి మూడు సంవత్సరాల పిల్లల చేత ఓమ్ని రుద్దించడం జరిగింది అంగన్వాడి విద్య ఆటపాటల విద్య అని మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని విద్యతో పట్టు అనుబంధక పోషక ఆహారాన్ని అందిస్తున్నామని తెలియజేశారు కార్పొరేటర్ బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ ఈ అక్షరాభ్యాసాన్ని ప్రతి ఒక్కరూ పండగలాగా జరుపుకోవాలని పిల్లలకు మంచిగా సరస్వతి దేవి దీవెనలు ఉండాలని ప్రార్థిస్తూ ఓంకారాన్ని పిల్లల చేత రుద్దించడం జరిగింది పిల్లల తల్లిదండ్రులు చాలా ఆనందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఇలా అందరి సమక్షంలో అక్షరాభ్యాస నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జయ భారతి, పిల్లలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముళ్లపొదల నడుమ ఎంపీడీవో కార్యాలయం



**ముద్దనూరు-నవభూమి:** స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం ముళ్లపొదల న డుమ దర్శనమిస్తోంది.

స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఉంది. గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంతాలలోని అండర్‌డ్రైనేజీ మురుగు నీరు ఎంపీడీవో కార్యాలయం పక్క నుంచి అటువైపు వెళుతుంటుంది. దీంతో ఎంపీడీవో కార్యాలయం ఒక పక్క రహదారి చుట్టూ కంపచెట్టు విపరీతంగా పెరిపోయి విషపురుగులు అధికంగా వస్తున్నాయని ఉద్యోగులు, సిబ్బందితోపాటు స్థానికులు పేర్కొంటున్నారు. ఇలాంటి చోటు నుంచి సమీపంలోని కాలనీకి ప్రజలు వెళ్లాలంటే ఒక పక్క విషపురుగులు,మరో పక్క మురుగునీరు దుర్వాసనతో హడలిపోతున్నారు.

# తల్లికి వందనం వర్తింపు చేయాలి

◆డాక్టర్ గుదే రాజారావు



**బాపట్ల -నవభూమి :**కాంట్రాక్టు ఉద్యోగులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఆశా వర్కర్లకు అంగన్వాడి టీచర్లకు వారి పిల్లలకు కుడా తల్లికి వందనము వర్తింపు చేయాలి. డాక్టర్ గుదే రాజారావు అధ్యక్షులు బహుజన సమాజ్ పార్టీ బాపట్ల జిల్లా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిరు ఉద్యోగస్తులకు న్యాయం చేసే దిశగా వెంటనే చర్యలు తీసుకొని చిరు ఉద్యోగస్తులకు తల్లికి వందనం అమలు చేయాలి రాష్ట్ర ప్రభుత్వానికి బహుజన సమాజ్ పార్టీ విజ్ఞప్తి చేస్తా ఉన్నాది.అదేవిధంగా పూర్తిగా 15000 రూపాయలు తల్లి వందనము కింద తల్లికి కాంట్రాక్టు ఉద్యోగులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఆశా వర్కర్లకు అంగన్వాడి టీచర్లకు వారి పిల్లలకు కుడా తల్లికి వందనము వర్తింపు చేయాలి. డాక్టర్ గుదే రాజారావు జమ చేయాలని కోరుచున్నాము. గత ప్రభుత్వంలో స్కూలు మెయిన్టెనెన్స్ అని ఆ రెండు వేల రూపాయలు పక్కదారి పట్టినవి అని అప్పటి ప్రతిపక్షంలో ఉన్న ఇప్పటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రజలకు తెలియజేశారు.

మరి ఈ కూటమి ప్రభుత్వంలో ఆ 2000 రూపాయలు పక్కదారి పట్టించకుండా తల్లి ఎకౌంట్లోనే వేయాలని మీరు చెప్పిన మాట నిలబెట్టుకోవాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది. అప్పటి ప్రతిపక్షపు ఎమ్మెల్యే ఇప్పటి ఇరిగేషన్ శాఖ నిమ్మల రామానాయుడు గత ప్రభుత్వంలో ఇస్తున్న అమ్మఒడి పథకాన్ని కొతల్ పథకాన్నిగా వర్ణించారు.

మరి ఇప్పటి కూటమి ప్రభుత్వం ఇస్తున్న తల్లికి వందనాన్ని ఏమని వర్ణించాలని సూటిగా ప్రజలకు తెలియజేయాలని ఈ కూటమి ప్రభుత్వానికి తెలియ జేస్తున్నాము. ప్రజలకు తల్లి అకౌంట్లో నేరుగా 15000 రూపాయలు ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు వేస్తానని చెప్పి ఇప్పుడు ప్రజలను మోసం చేసే విధంగా 13000 రూపాయలు తల్లి అకౌంట్లో వేయటం ప్రజలను మోసం చేయడమేననీ బహుజన్ సమాజ్ పార్టీ ఆరోపిస్తుంది. అదేవిధంగా ఆట బిడ్డ నిధి కింద ప్రతి 18 సం? నిండిన ప్రతి ఆడబిడ్డకు 1500 రూపాయలు ఇస్తానన్న మాట కూడా నిలబెట్టుకోవాలని బహుజన సమాజ్ పార్టీ కోరుచున్నాది.

### వ్యాధి పట్ల వైద్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండి

# ప్రజలలో అవగాహన కల్పించాలి

కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం జూన్ 16 .(నవభూమి ప్రతినిధి):**అతిసార వ్యాధి (డయేరియా)మహమ్మారి పట్ల వైద్య శాఖ అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. సోమవారం. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం స్థానిక కలెక్టరేట్ నందు అతిసార వ్యాధి పై ముద్రించిన ప్రచార కరపత్రాన్ని ఆయన ఆవిష్క రించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న రెండు నెలల పాటు పల్లెల్లో మురికి వాడల్లో స్టాప్ డయేరియా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు.స్టాప్ డయే రియా క్యాంపెయిన్ సందర్భంగా జూన్ నుంచి జూలై 31 వరకు రెండు నెలలపాటు జిల్లా వ్యాప్తం గాస్టాప్ డయేరియా క్యాం పెయిన్ నిర్వహించాల న్నారు దీనిలో భాగంగా ఈనెల 16 నుండి ప్రతి ఇంటికి 2 ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు 14 జింక్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు అదే విధంగా ప్రతి పీహెచ్సీ సిహెచ్సి హెల్త్ హెల్త్ సెంటర్లు అంగన్వాడీ కేంద్రాలు జిల్లాలో 2,456 వరకు ఉన్నాయని వీటిలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు జింక్ మాత్రలు సమృద్ధిగా అందుబాటులో ఉంచామ న్నారు. అతిసార వ్యాధితో బాధపడేవారు ఈ యొక్క కేంద్రాలను సందర్శించి ఓ ఆర్ ఎస్ జింక్ మాత్రలు వాడాల న్నారు. మైల్డ్, సివియర్, సీరియస్ కేసులకు సం బంధించి ఏ బి సి ప్లాన్ ఉందని, సివియర్ సీరియస్ కేసులు ఆసు పత్రులలో వైద్య సేవలు పొందాలన్నారు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తామని, తల్లికి అతిసారపై అవగాహన కల్పించుట, ఏఎన్ఎం, ఆశా, ఇబ్బంది ద్వారా గృహ సందర్శనలో భాగంగా అతిసార లక్షణాలు కనుగొంటారన్నారు. హెల్త్ వెల్నెస్ సెంటర్ల పరిధిలోని అన్ని పాఠశాలల్లోని బడి పిల్లలకు హ్యాండ్ వాష్, పరిశుభ్రత గురించి అవ గాహన కల్పిస్తారన్నారు. అతిసార ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు.నీటి యొక్క నాణ్యతను పరీక్షించుట, నీటిలో నాణ్యత లోపించిన యెడల పంచా యతీ సిబ్బందితో క్లోరినేషన్ చేయించుట ద్వారా సురక్షిత నీరు అందేలా చూడాలన్నా రు. కీటక జనిత వ్యాధుల నియంత్రణ పట్ల డెంగ్యూ, మలేరియా వ్యాధుల ప్రబలకుండా అప్రమత్తం గా ఉండాలన్నారు.రక్షిత మంచినీరు ఉపయో గించడాన్ని, గ్రామ పంచాయతీ స్థాయిలలో పారిశుద్ధ్య పద్ధతులను అనుసరిస్తూ స్వచ్ఛ గ్రామం రక్షిత నీరు మెరుగైన భవిష్యత్తు నినాదంతో రెండు నెలల అవగాహనా ప్రచారం గావించాలన్నారు. స్టాప్ డయేరియా ప్రచారం ప్రజారోగ్యం పట్ల వైద్య సిబ్బంది దృష్టి సారించాలని .ఈ రెండు నెలల కాలంలో సమగ్రమైన, బహుళ క్షేత్ర విధానాన్ని అనుసరిస్తూ బాలల మరణాన్ని పూర్తిగా అరికట్టాలన్నది స్టాప్ డయేరియా ప్రచార ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డి ఎం అండ్ హెచ్ ఓ సిహెచ్వి భరత లక్ష్మి,, జిల్లా ఇమ్యూని కేషన్ అధికారి బీవీవి సత్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### పి-4 బంగారు కుటుంబాల ఆర్థిక, సామాజిక

# అభివృద్ధికి ప్రభుత్వం కృషి

జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**బాపట్ల - నవభూమి :** పి-4 బంగారు కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి-4 కింద డిఆర్డిఏ దత్తతకు తీసుకున్న బంగారు కుటుంబాలకు చేయూతనందించే కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. బంగారు కుటుంబాల జీవనస్థితిగతులను పరిగణాలలోకి తీసుకున్న డి ఆర్ డి ఏ 13 కుటుంబాలను దత్తత తీసుకుంది. వారికి స్థిరమైన జీవనోపాదులు కల్పించడం కొరకు రూ.10.95 లక్షలను జిల్లా కలెక్టర్ మంజూరు చేశారు. చెక్కు రూపంలో నగదును బంగారు కుటుంబాలకు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఒకరికి బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్, ముగ్గురికి వినికిడి యంత్రాలను ఉచితంగా పంపిణీ చేశారు. బంగారు కుటుంబాలకు జిల్లా అధికారులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 విధానం బాపట్ల జిల్లాలో అమల్లోకి వచ్చిందన్నారు. అట్టడుగున, అత్యల్ప ఆదాయం ఉన్న కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం సర్వే ద్వారా గుర్తించి బంగారు కుటుంబాలుగా నామకరణం చేసిందన్నారు. అలాంటి కుటుంబాలు బాపట్ల జిల్లాలో 62వేలు ఉన్నాయన్నారు. వారికి చేయూతనందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. దీంతో జిల్లా అధికారులు, బ్యాంక్ అధికారులు 300 మంది మార్గదర్శిలుగా సంబంధిత వెబ్ పోర్టల్‌లో తమ పేర్లు నమోదు చేసుకున్నారని వివరించారు. రూ.50 లక్షలకు మించి వార్షికాదాయం ఉన్న కుటుంబాలను మార్గదర్శిలుగా గుర్తించిందన్నారు. అలాంటి మార్గదర్శిలు 6000 మంది నమోదయాలన్నారు. బంగారు కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మార్చడమే లక్ష్యంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. పి-4 విధానంపై విస్తృత ప్రచారం చేయాలని ఆయన సూచించారు.

ఎస్.ప్రవీణ గొర్రెల పెంపకం కొరకు రూ.రెండు లక్షలు, టి లక్ష్మి గృహ నిర్మాణం కొరకు రూ.రెండు లక్షలు, కె.అరుణ కిరాణా దుకాణం కొరకు రూ.ఒక లక్ష, షేక్ కరిష్మా ఇంటి నిర్మాణం కొరకు రూ.ఒక లక్ష, కె.పోలేరమ్మ చేపల వ్యాపారం కొరకు రూ.ఒక లక్ష, సింగోతు లక్ష్మి వ్యవసాయం కొరకు రూ.ఒక లక్ష, తోట కనకమ్మ ఇంటి అప్పు కొరకు రూ.ఒక లక్ష, ఎం. మేరి కూరగాయల వ్యాపారం కొరకు రూ.50 వేలు, కంచర్ల మహాలక్ష్మి ఇంటి నిర్మాణం కొరకు రూ.50 వేలు నగదు అందజేశారు.

అలాగే రూ.50 వేలు విలువచేసే వినికిడి యంత్రాలను పద్మ, వెంకట శేషమ్మ, కోటేశ్వరమ్మ లకు అందజేశారు. బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్ ను పెదగంజాం గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, వెలుగు అధికారులు కె రవికుమార్, జి సుబ్బారావు, పాల్గొన్నారు.

# కోసిగి ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించండి




**కోసిగి జూన్ 16(నవభూమి) :**మండలంలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోసిగి మండల సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.. ఈ కార్యక్రమం సిపిఐ మండల కార్యదర్శి . గోపాల్ ఆధ్వర్యంలో జరిగింది. హాస్పిటల్ సమస్యలపై స్థానికంగా ఉన్న మెడికల్ ఆఫీసర్ మనోజ్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ముఖ్య అతిథులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ కోసిగి మండలంలో పేరుకు మాత్రం ప్రభుత్వ హాస్పిటల్ కానీ రోగులు, వైద్యానికి చేయించడానికి హాస్పిటల్ కి వస్తే స్థానికంగా డాక్టర్లు చేయి పట్టుకొని చూడటం లేదని వారు అన్నారు .మండలంలో 28 గ్రామాలు ఉన్నాయి జనాభా 60,000 వరకు ఉంది కానీ అకస్మాత్తుగా ఎవరికైనా ఛాతి మీద నొప్పి వస్తే హాస్పిటల్ లో ఈసీజీ గానీ టుడే ఈకో గాని టిఎంటి, గుండెకు సంబంధించిన ఈ మూడు మిషన్లు ప్రభుత్వ హాస్పిటల్ లో ఒకటి కూడా లేవు అని పేషెంట్లు బాధ భరించలేక ప్రైవేట్ హాస్పిటల్లో అడ్మిట్ అవుతున్నారు అన్నారు. గ్యాస్ ప్రాబ్లం ఉన్న కూడా ప్రైవేట్ వాళ్లు గుండె నొప్పి ఉందని ఆరోగ్యశ్రీ కార్డు పేరుపైన ఉన్న గుండె ఆపరేషన్ చేసి కొన్ని లక్షలు రూపాయలు వసూలు చేస్తున్నారు. కావున కోసిగి హాస్పిటల్లో గుండెకు సంబంధించిన చెకప్ చేసే మిషన్లు ప్రభుత్వ ఆసుపత్రిలో అర్జెంటుగా గుండె నొప్పి ఉన్నవాళ్లకు ఇక్కడ వాళ్లకు మిషన్లు తెప్పించి గుండె వైద్యం చేయాలని అదేవిధంగా కానుపుల సమయంలో బిడ్డ అడ్డం తిరిగితే సిజరింగ్ ఆపరేషన్ సౌకర్యం కల్పించాలని పగలు రాత్రి ఎంబిబిఎస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లను నియమించాలని కమిటీ హెల్త్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని గ్రామంలో ఉండే ఆయుష్మాన్ హాస్పిటల్ ను నిరుపయోగంగా ఉండే వాటిని ఓపెన్ చేసి హాస్పిటల్ సిబ్బందిని ఎక్కువ నియమించాలని గత ప్రభుత్వంలో పేదవాళ్ళకి కంటి వైద్యం డాక్టరు ఉండేవాళ్ళు ఇప్పుడు డాక్టర్స్ లేక చాలామంది కంటిచూపు పోయిన వాళ్ళు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. కావున తక్షణమే కంటి డాక్టర్ ను నియమించాలని అదేవిధంగా కాన్పులు అయ్యిన వారికీ ప్రభుత్వం నుంచి కొంత డబ్బు గవర్నమెంట్ చెక్కు రూపంలో అమౌంట్ కూడా ఇచ్చేవాళ్ళు కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ సమస్యని బంద్ చేయడం జరిగింది ఇదే సమస్యను తిరిగి కొనసాగించాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది .ఈ కార్యక్రమంలో ఓంకార్ స్వామి, ఎస్ వీరేష్, శ్రీనివాసులు, వీరారెడ్డి, ఈరన్న, వివిధ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## బ్రాందీ షాపు ఏర్పాటును నిరసిస్తూ గ్రామస్తులు ధర్నా



**అమలాపురం. జూన్16.( నవభూమి ప్రతినిధి) :**అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం పెదపట్నం గ్రామంలో ఆంజనేయస్వామి. ఆలయం ఎదురుగా బ్రాందీ షాపు ఏర్పాటును నిరసిస్తూ గ్రామస్తులు. సోమవారం ధర్నా నిర్వహించారు బ్రాందీ షాప్ ఎదురుగా. నిలుచుని నిరసన తెలిపారు గృహాలు దేవాలయ చెంతనే బ్రాందీ షాప్ ఏర్పాటుపై గ్రామస్తుల నిరసన తెలుపుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు గతంలో ఇక్కడ బ్రాందీ షాపు ఏర్పాటు చేస్తుండగా గ్రామస్తులు అందరము అడ్డుకున్నాం గత ప్రభుత్వ అనుసరించిన విధంగానే ఈ కూటమి ప్రభుత్వంలో అనుసిరిస్తున్నారని బ్రాందీ షాప్ ఏర్పాటు చేస్తే నివాసాలు చెంతనున్న మహిళలు గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇచ్చట బ్రాందీ షాప్ ఏర్పాటు మానుకోవాలని లేకపోతే తీవ్ర పరిమాణాలకు దారితీస్తాదని. బ్రాందీ షాప్ ఏర్పాటు విరమించుకోవాలని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు లేనియెడల ఈ ధర్నాను చాలా ఉధృతం చేసే పరిస్థితి ఎదురవుతాయని గ్రామస్తులంటున్నారు.ఈ కార్యక్రమంలో గెద్దాడ సత్యవతి చెల్లింగి సత్యనారాయణ. కుక్కల సక్కుబాయి ముత్యాల సుబ్రమణ్యం కుక్కల వేణు చెల్లింగి వరలక్ష్మి. అరుగుల కృష్ణవేణి తదితరులు ఈ నిరసన ధర్నాలో పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్య తీరేదెన్నడో..?

**జమ్మలమడుగు-నవభూమి :** రెవెన్యూ డివిజన కేంద్రం, నియో జకవర్గ కేంద్రమైనజమ్మలమడుగు, పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు ఎక్కువవుతోంది. దీంతో స్థానికులతోపాటు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పాత బస్టాండులో బస్సులు, కార్లుతదితర వాహనాలు రోడ్డుపై అడ్డదిడ్డంగా వెళుతుండడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటోంది. తోపుడుబండ్ల వ్యాపారులు మెయిన్‌రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసుకోవడంతో ట్రాఫిక్ సమస్యకు మరో కారణం ఉంటోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక జమ్మలమడుగులో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కూరగాయల మార్కెట్‌వీదిలో పూలవ్యాపారులకు వెనక్కు పంపించి రోడ్డు విశాలంగా చేశారు. అయితే గాంధీ విగ్రహం పక్కన పడమరవైపు వరుసగా ముద్దనూరు రోడ్డుకు వివిధ దుకాణాలు ఎదురుగా తోపుడు బండ్లు వెలిశాయి. గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ ట్రాఫిక్ సమస్య ఉన్నప్పటికి ఏ ఒక్కరికి పట్టడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజు రోజుకు రోడ్డును ఆక్రమిస్తున్నా అడిగేవారు లేరు. ప్రధాన రోడ్డుపై ప్రొద్దుటూరు వైపు నుంచి నాన్‌స్టాఫ్ సర్వీసులు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులు, దూర ప్రాంతాలకు వెళ్లే వాహనాలు గాంధీ విగ్రహం వద్ద, మలుపులో కర్నూలు రోడ్డుకు వెళ్లాలంటే ఇబ్బందులు తప్పడంలేదు. ఇక్కడ తోపుడుబండ్లు రోడ్డుపై అడ్డంగా ఉండడంతో డ్రైవర్లు వాహనాలను అతి జాగ్రత్తగా నడపాల్సి వస్తోంది. ఏమాత్రం పొరపాటు జరిగినా ప్రమాదం జరుగుతుందోనని బస్సు డ్రైవర్లు భయం భయంతో మలుపులో తిప్పుకుని వెళుతుంటారు. గత ఏడాది అదే ప్రాంతంలో ఆర్టీసీ బస్సు తోపుడుబండ్లవైపు బ్రేక్ ఫెయిల్ అయి దూసుకొచ్చిన ఘటనలో అక్కడున్న ద్విచక్ర వాహనాలు ధ్వంసమై లక్షల రూపాయలు నష్టం వాటిల్లింది. ప్రస్తుతం అధికారులు, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ఆ ప్రాంతంలో చర్యలు తీసుకుని ప్రమాదం జరుగక ముందే రోడ్డు వెడల్పు చేయాలని ఆర్టీసీ బస్సుల డ్రైవర్లు, అదికారులు విన్నవించినట్లు తెలిసింది. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డికి ఈ సమస్యను డిపో మేనేజర్ ప్రవీణ్, వారి సిబ్బంది తెలియజేసినట్లుగా కార్మికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా వెంటనే చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

## ప్రతి సమస్యకూ తక్షణం స్పందించాలి



**చిన్నమండెం-నవభూమి :** ప్రతి సమస్యకూ తక్షణం స్పందించాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. చిన్నమండెం మండలంలోని తన నివాసమైన బోరెడ్డిగారిపల్లెలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు. పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.